Registered No. HSE/49. [Price : Rs. 0.90 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3] HYDERABAD, TUESDAY, MARCH 24, 2015.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th March, 2015.

L. A. BILL NO. 3 OF 2015.

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty -sixth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Municipalities (Amendment) Act, 2015. *Short title and Commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Andhra Pradesh Municipalities Act, 1965, in section 43, in sub-section (1),- *Amendment of section 43, Act No. 6 of 1965*

## STATEMENT OF OBJECTS AND REASONS

Section 43 (1) of the Andhra Pradesh Municipalities Act, 1965 provide that the monetary limits specified in the table thereunder for making a contract on behalf of the Counsil by Commissioner and Committee consisting of the Chairperson, Commissioner and not less than three but not more than seven members, chosen in this behalf by the Counsil.

It is felt necessary to revise the monetary limits of the authorities for making a contract including administrative sanction for works of contracts to expedite the execution of works in Municipalities as in the case of Municipal Corporations. Further, it is also felt necessary to include Nagar Panchayat under the category Third Grade Municipalities for the purpose of empowering the Commissioner / Committee to sanction the works.

Accordingly, it has been decided to amend the said Act suitably.

The Bill seeks to give effect to the above decisions.

**Dr. P. NARAYANA,**
Minister for Municipal &
Urban Development, Urban Water Supply
and Urban Planning.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Cluse 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notificiation issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**Dr. P. NARAYANA,**
Minister for Municipal &
Urban Development, Urban Water Supply
and Urban Planning.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. P. NARAYANA,**
Minister for Municipal &
Urban Development, Urban Water Supply
and Urban Planning.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 3వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలికల, (సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

43వ పరిచ్ఛేదము నకు సవరణ. 1965లోని 6వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 43వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము- (1)లో,-

(1) "ఏదేని కాంట్రాక్టును" అను పదముల తరువాత "పనుల నిమిత్తం పరిపాలన మంజూరుతో సహా" అను పదములను చొప్పించవలెను.

(2) అందలి పట్టికకు బదులుగా ఈ క్రింది పట్టికను ఉంచవలెను, అదేదనగా :-

"పట్టిక

| పురపాలిక | ద్రవ్యపరమైన పరిమితులు | ప్రాధికారము |
|---|---|---|
| (1) | (2) | (3) |
| నగర పంచాయతీతో సహా మూడవ గ్రేడు పురపాలిక | (ఎ) రూ. 20,000/-లకు మించనపుడు | కమీషనరు |
| | (బి) రూ. 20,000/-లకు మించి అయితే రూ. 50,000/-లకు మించనపుడు | ఛైర్-పర్సన్, కమీషనరు మరియు ఈ విషయములో కౌన్సిలుచే ఎంపిక చేయబడిన ముగ్గురికి తక్కువ కాకుండా అయితే, ఏడు మందికి మించనట్టి సభ్యులతో కూడిన కమిటీ. |
| రెండవ గ్రేడు పురపాలిక | (ఎ) రూ. 50,000/-లకు మించనపుడు | కమీషనరు |
| | (బి) రూ. 50,000/-లకు మించి, అయితే రూ. 1,00,000/-లకు మించనపుడు | ఛైర్-పర్సన్, కమీషనరు మరియు ఈ విషయములో కౌన్సిలుచే ఎంపిక చేయబడిన ముగ్గురికి తక్కువ కాకుండా అయితే, ఏడు మందికి మించనట్టి సభ్యులతో కూడిన కమిటీ. |
| మొదటి గ్రేడు పురపాలిక | (ఎ) రూ. 1,00,000/-లకు మించనపుడు | కమీషనరు |
| | (బి) రూ. 1,00,000/-లకు మించి, అయితే రూ. 2,00,000/-లకు మించనపుడు | ఛైర్-పర్సన్, కమీషనరు మరియు ఈ విషయములో కౌన్సిలుచే ఎంపిక చేయబడిన ముగ్గురికి తక్కువ కాకుండా అయితే, ఏడు మందికి మించనట్టి సభ్యులతో కూడిన కమిటీ. |

| పురపాలిక | ద్రవ్యపరమైన పరిమితులు | ప్రాధికారము |
|---|---|---|
| (1) | (2) | (3) |
| ప్రత్యేక గ్రేడు పురపాలిక | (ఎ) రూ. 2,00,000/-లకు మించనపుడు | కమీషనరు |
| | (బి) రూ. 2,00,000/-లకు మించి, అయితే రూ. 4,00,000/-లకు మించనపుడు | ఛైర్-పర్సన్, కమీషనరు మరియు ఈ విషయములో కౌన్సిలుచే ఎంపిక చేయబడిన ముగ్గురికి తక్కువ కాకుండా అయితే, ఏడు మందికి మించనట్టి సభ్యులతో కూడిన కమిటీ. |
| సెలక్షన్ గ్రేడు పురపాలిక | (ఎ) రూ. 5,00,000/-లకు మించనపుడు | కమీషనరు |
| | (బి) రూ. 5,00,000/-లకు మించి, అయితే రూ. 10,00,000/-లకు మించనపుడు | ఛైర్-పర్సన్, కమీషనరు మరియు ఈ విషయములో కౌన్సిలుచే ఎంపిక చేయబడిన ముగ్గురికి తక్కువ కాకుండా అయితే, ఏడు మందికి మించనట్టి సభ్యులతో కూడిన కమిటీ". |

## ఉద్దేశాలు - కారణాలు

కమీషనరు మరియు ఈ విషయములో కౌన్సిలుచే ఎంపిక చేయబడిన ముగ్గురికి తక్కువ కాకుండా అయితే, ఏడుమందికి మించనట్టి సభ్యులతో పాటు ఛైర్-పర్సన్, కమీషనరులతో కూడిన కమిటీచే కౌన్సిలు తరఫున కాంట్రాక్టు చేయుట కొరకు అందలి పట్టికలో నిర్ధిష్టపరచబడిన ద్రవ్యపరమైన పరిమితులను ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 43(1)వ పరిచ్ఛేదము నిబంధిస్తోంది.

పురపాలక కార్పొరేషన్ల విషయములో వలెనే పురపాలికలలో కూడ పనుల అమలును త్వరితగతిన చేయుటకై కాంట్రాక్టుల పనులకు పరిపాలన మంజూరుతోసహా కాంట్రాక్టు చేయు నిమిత్తం ప్రాధికారుల ద్రవ్యపరమైన పరిమితులను సవరించవలసిన అవసరం ఉందని భావించడమైనది. తదుపరి, పనులను మంజూరు చేయుటం కోసం కమీషనరు / కమిటీకి అధికార మిచ్చు నిమిత్తం మూడవ గ్రేడు పురపాలికల కేటగిరీ క్రింద నగర పంచాయతీని చేర్చవలసిన అవసరం ఉందని కూడ భావించడమైనది.

తదనుసారంగా, సదరు చట్టమును, తగు విధముగా సవరించాలని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించినది.

**డా. పి. నారాయణ,**
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా మరియు
పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనను జారీ చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అట్లు జారీ చేసిన అధిసూచన చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసన మండలి ఉభయ సదనముల సమక్షములో ఉంచవలెను మరియు అవి శాసన మండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి ప్రదత్త శాసన నిర్మాణము గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

**డా. పి. నారాయణ,**
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా మరియు
పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి.

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ పురపాలికల (సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన మీదట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. పి. నారాయణ,
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా మరియు
పట్టణ ప్రణాళిక శాఖ మంత్రి.

కె. సత్యనారాయణరావు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.